# శక్తికి మించిన పరుగు

## లక్ష్మీశ్రీనివాసన్

పచ్చని మామిడి తోరణాల పందిట్లో పురోహితుడి మంత్ర పఠనాలతో మంగళ వాద్యాల మార్మ్రోగుతూండగా, మల్లెపూల సువాసనలు గుబాళిస్తున్న కళ్యాణ వేదిక మీద మల్లిక పెళ్ళయిపోయింది

ఆ దృశ్యం కన్నులారా గాంచిన ఆదెమ్మ మనసు ఆనంద పారవశ్యంలో తేలియాడింది

మల్లి పెళ్ళి బ్రహ్మాండంగా చేశావు ఆదెమ్మా!

గొప్పవాళ్ళ ఇళ్ళల్లోకూడా ఇంత ఘనంగా జరగదు పెళ్ళి!

పెద్ద ఉద్యోగస్థుడైన అల్లుడు దొరికాడు నీ కోరిక ఫలించింది!!!

పెళ్ళికొచ్చిన బంధువులంతా అదేపనిగా తనను అభినందిస్తుంటే సంతోషంతో ఆదెమ్మ కన్నులు చెమ్మగిల్లాయి కొన్ని క్షణాలపాటు కళ్ళు మూసుకొని తన ఇష్టదైవాన్ని మనసారా స్మరించుకొని కళ్ళు తెరిచింది ఆదెమ్మ

–ప్రక్క మంచం మీద ప్రశాంతంగా నిద్రపోతోంది పందొమ్మిది వసంతాల మల్లి మరో మంచంమీద ఇద్దరి పిల్లల్ని ఇరికించుకొని పడుకొని వున్నాడు ఆమె భర్త ఆదినారాయణ

గుడిసె ముందున్న వేప చెట్టు మీది నుంచి ఒకటేగోలగా అరుస్తున్నాయి కాకులు ఆ చుట్టుప్రక్కల గుడిసెల్లోంచి ఒకదాని కొకటి పోటీ పడ్డట్టు కోళ్ళు కూస్తున్నాయి అప్పుడే తూర్పుదిశ తెల్లబడుతోంది

'ఇదంతా కలన్నమాట' ఇంత అందమైన ఆలోచిస్తూ పడుకోవటమేనేమో! రేపు మల్లిని చూడ్డానికి మళ్ళీ ఎవరో వస్తున్నారు తన కల నిజమవుతుందా? అనుకుంటూ పైకి లేచింది ఆదెమ్మ

కల నిజమవుతుందో లేదోగాని ఆ కలంత అందంగానే మల్లి పెళ్ళి చెయ్యాలని చూస్తోంది ఆదెమ్మ ఆమె భర్త ఆదినారాయణ కూలి పని చేస్తుంటాడు నాలుగిళ్ళల్లో తనూ పనిచేసి అతడికి సాయపడుతోంది ఆదెమ్మ



భర్తను నిద్రలేపి తను పనికెళ్తున్నట్టు చెప్పి–పావు గంటలో మహలక్ష్మి గారింటికి వచ్చింది ఆదెమ్మ

అప్పటికే నిద్రలేచి దైవపూజ కూడా ముగించుకొని టీ త్రాగుతున్న మహలక్ష్మిగారు ఆదెమ్మ రావడంతోనే టీ ఇచ్చారు టీ త్రాగి గబ గబా తన పనంతా చక్కబెట్టుకొని వంట గదిల్లోవున్న మహలక్ష్మిగారి దగ్గరకొచ్చింది ఆదెమ్మ వెళ్ళిపోతున్నావా ఆదెమ్మా? అడిగారు మహలక్ష్మిగారు

ఔ నమ్మగారూ! రేపు నేను పన్లోకి రానండి! అంది ఆదెమ్మ

ఆమె మాటలు వింటూనే మహలక్ష్మిగారి గుండెల్లో రాయిపడింది పని మనిషి రాకపోతే ఎంత అవస్థపడాలో ఆమెకు బాగా తెలుసు చాలా ఏళ్ళ క్రితం ఆ అలవాటు తప్పిపోవడంవల్ల ఇంటి చాకిరి చెయ్యాలంటేనే ఆమెకు భయంవేస్తుంది

పదిహేను రోజుల క్రితమేగా మానేశావు! మళ్ళీ ఇంతలోనే ఏమైంది? అంత అవసరమా? అన్నారు కొన్ని క్షణాలు తర్వాత మహలక్ష్మిగారు

అవసరమే నమ్మగారూ! లేకపోతే నేను రాకుండా వుండనని శ్రీమరికి తెలుసుకదా! అంది ఆదెమ్మ

ఏమిటో అంత అవసరం? నాతో చెప్పకూడ నిదా? నవ్వుతూ అడిగారు

మా గురించి సర్వమూ తెలిసిన మీకు చెప్పకూడనిదేముంటుందమ్మగారూ! రే పొద్దున్న మా మల్లిని చూడ్డానికొస్తున్నారు వాళ్ళకేదో కాస్త మంచి చెడ్డా చూడటం వుంటుందికదా రే పొక్కరోజుకి సర్దుకోండి! అంది ఆదెమ్మ

అదా సంగతి ఈ మాట ముందు చెప్పవేం? ఇంతకీ పెళ్ళి చూపుల కొస్తున్న దెవరు? దగ్గర వాళ్ళేనా?

కాదమ్మా పైసంబందమే! వాళ్ళది వుయ్యూరట!

ఇదేనా కుదిర్చేసుకోండి ఆదెమ్మా! వెళ్ళు ఎల్లుండి మాత్రం తప్పక వచ్చెయ్యి అన్నారు మహలక్ష్మిగారు

అలాగే అమ్మగారూ! అని మరో ఇంటివైపు నడిచింది ఆదెమ్మ

మళ్ళికిది రెండో సంబంధమన్నమాట అనుకున్నారు మనసులో మహాలక్ష్మిగారు వెళ్ళున్న ఆదెమ్మను చూస్తూ

ఆదెమ్మ వారింట్లో ఎంతో కాలంనుండి పని చేస్తోంది అక్కడి మాటిక్కడా ఇక్కడి మాటక్కడా చెప్పే మనిషి కాదు ఆదెమ్మ విలువైన వస్తువు కళ్ళెదురుగా వున్నా విషప్రాయంగా చూస్తుందే తప్ప ముట్టుకోదు ఆ నమ్మకమే ఆదెమ్మ విలువను పెంచి ఆ ఇంట్లో ఒక ఆత్మీయురాలిలా కలిసి పోయేందుకు తోడ్పడింది అప్పుడప్పుడూ తమ స్వవిషయాలు కూడా ఆదెమ్మకు చెబుతుంటారు మహాలక్ష్మిగారు అలాగే తన కష్ట సుఖాలన్నీ ఆమెతో చెప్పుకుంటుంది ఆదెమ్మ

పదిహేను రోజుల క్రితం మళ్ళికి ఓ సంబంధం వచ్చిందని చెప్పింది ఆదెమ్మ వాళ్ళది వెంకట పాలెం అబ్బాయి అందగాడే అయినప్పటికీ కూలి పని చేస్తాడట కుర్రాడి కెలాంటి చెడు అలవాట్లు లేవు తెచ్చిన కూలి డబ్బులు తల్లి తండ్రుల కిచ్చేస్తాడు అతని డబ్బుతోనే గవర్నమెంటు వారిచ్చిన స్థలంలో చిన్న యిల్లు కట్టుకున్నారు కట్నం రెండు వేలకు మించి అడగలేదు అయినా తనకా సంబంధం ఇష్టం లేదన్నది ఆదెమ్మ

అన్నివిధాలా బాగున్నట్టుందే ఎందుకు ఇష్టం లేదు? అన్నారు మహాలక్ష్మిగారు

చూస్తూ చూస్తూ కూలి పనివాడి కేమిస్తాం అమ్మగారూ! ఏదో మా బతుకులిలా పోతున్నాయి దాన్నేదో చిన్న ఉద్యోగం చేసుకునే అయ్య చేతిలో పెడదామను కుంటున్నాడు మీ ఆదినారాయణ! అంది ఆదెమ్మ

నీ భర్త ఆలోచన బాగానే వున్నది కాని ఆదెమ్మా నాదో సందేహం ఇప్పుడెంత చిన్న ఉద్యోగం చేస్తున్న వాడికైనా పెద్ద ఎత్తున కట్నం కావాలి కాస్తో కూస్తో వున్నవాళ్లే కట్నాలిచ్చి పెళ్ళి చెయ్యడానికి సతమతమైపోతున్నారు అంతదాకా ఎందుకు మా లలిత విషయమే చూడు దాని గురించి మేం బాధపడని రోజు లేదు శక్తికి మించిన పరుగు పెట్టామని ఇప్పుడు చింతిస్తున్నాం అలాగని మీకు ఆశలుండ కూడదని నేననటంలేదు ఒకమాదిరి ఉద్యోగం చేసుకుంటున్నవాడైనా ఇప్పుడు నేలమీద నడవటం లేదు అందుకని నీ భర్తా నువ్వూ బాగా ఆలోచించుకోండి! అన్నారు మహాలక్ష్మిగారు


ఆలోచన కేముందమ్మా దాని పెళ్ళి కోసం తిని తినక అయిదు వేల వరకూ కూడ బెట్టాం ఆ తర్వాత మీ వంటివారు నలుగురూ సాయం చెయ్యకపోతారా అని మా ధైర్యం అదిగాక అమ్మగారూ నా మనసులోని మాట చెబుతున్నాను మీకు నేను సెకండ్‌ఫారం వరకూ చదువుకున్నాను నాకంటే ఎక్కువ చదువుకున్నవాణ్ణి ఏదో చిన్న ఉద్యోగం చేసుకుంటున్నవాణ్ణి పెళ్ళి చేసుకోవాలని మనసులో కోరికగా వుండేది కానీ మా నాన్న పోవడంతో నా కోరిక ఫలించలేదు ఇప్పుడు నా కూతుర్నయినా ఓ ఉద్యోగస్థుడికిచ్చి పెళ్ళి చెయ్యాలని ఆశ పడుతున్నానమ్మగారూ! అంతమాత్రాన మీ ఆదినారాయణ నన్నేదో కష్టపెడుతున్నాడని మీరనుకోవద్దు! అంది ఆదెమ్మ

నీ ఆశ ఫలించాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను ఆదెమ్మా! అన్నారు ఇకా విషయం గురించి తనంతగా మాట్లాడ్డం బాగుండదని మహాలక్ష్మిగారు

ప్రతి మనిషి ఒక మెట్టెక్కాలనుకోవడం సహజం! అది వాళ్ళ ఆత్మ స్థయిర్యాన్నిబట్టి వుంటుంది ఆర్థిక పరిస్థితినిబట్టి కూడా కొంత వుంటుందేమో

ఆ విధంగాచూస్తే మహాలక్ష్మిగారి పెద్దమ్మాయి పద్మ; రెండో అమ్మాయి రమ చాలా అదృష్టవంతు లని చెప్పాలి వాళ్ళ పెళ్ళిళ్ళు జరిగేనాటికి ముకుందయ్యగారు భాగస్వామిగా వుంటున్న చిట్‌ఫండ్ కంపెనీ మంచి లాభాలతో నడుస్తూం డేది పద్మ వివాహం ఓ ఇంజనీరుతోను రమ వివాహం ఓ లెక్చరర్‌తోనూ ఎంతో ఘనంగా జరిపించారు ఆఖరమ్మాయి లలిత పెళ్ళి మరింత ఘనంగా చెయ్యాలనుకునే సమయానికి ఆయన అదృష్టం తిరగబడింది మిగతా భాగస్వాములు మోసం చెయ్యడంతో ఆమున ఆస్థి చాలామటుకు పోయింది

అయినా ఎక్కిన మెట్టు దిగలేక పట్టుదలగా లలిత పెళ్ళి కూడా ఓ కాలేజి లెక్చరర్‌తో జరిపించారు ఏదో బాధపడి అల్లుడి కివ్వాల్సిన కట్నం వగైరాలు ఇచ్చేశారు గాని అన్నమాట ప్రకారం స్కూటరు కొనివ్వలేకపోయారు ఆ స్కూటరు



# శక్తికి మించిన పరుగు

సమస్య ఇప్పుడు లలిత జీవితానికి సుఖం లేకుండా చేస్తోంది తనకూ భర్తకూ ఆ విషయమ్మై ఈమధ్య తరచూ ఘర్షణ జరుగుతోందని ప్రతి ఉత్తరం లోనూ వ్రాస్తోంది లలిత ఆ ఉత్తరాలు మహలక్ష్మి ముకుందయ్యగార్లకు మనశ్శాంతి లేకుండా చేస్తున్నాయి

ఆదెమ్మ వెళ్ళిపోయాక ఇదంతా తలపుకొచ్చి ఆలోచిస్తూ అలాగే కూర్చుండిపోయారు మహలక్ష్మి గారు ఎది ఏమైనా కట్నం ఇచ్చి పెళ్ళి చెయ్యటమే ఒక సమస్య అనుకుంటే ఆ తర్వాత అల్లుడికివ్వాల్సిన కానుకలు మరో పెద్ద సమస్య అనిపించిందామెకు

* * * * *

మల్లికి పెళ్ళిచూపులైన మరుసటిరోజు మహలక్ష్మి గారింటికి వస్తూనే అమ్మగారూ నిన్న వచ్చిన సంబంధం మా అందరికి నచ్చింది! అంది ఆదెమ్మ ఆమె ముఖంలో తన కోరిక ఫలించబోతూందన్న తృప్తి ఆనందమూ తొణికిసలాడుతున్నాయి

శుభవార్త చెప్పావు ఆదెమ్మా! నువ్వు కోరుకుంటున్నట్టు అబ్బాయి ఉద్యోగస్థుడేనా? అన్నారు మహలక్ష్మిగారు

ఔనమ్మా ఎదో కాలేజీలో ప్యూనుగా పని చేస్తున్నాడట జీతం అరొందలుపైనే వస్తుందన్నారు అబ్బాయి చాలా అందమైనవాడమ్మా! అంది మురిసిపోతూ ఆదెమ్మ

కట్నం వగైరాలన్నీ మాట్లాడుకున్నారా ఆదెమ్మా?

అది అయిందమ్మా! వాళ్ళు ఎనిమిది వేలడిగారు అందరూ చెప్పగా చెప్పగా ఆరు వేలకు ఒప్పుకున్నారు అరొందలు ఆడపడుచు కట్నం అబ్బాయికి ఉంగరం వాచీ సైకిలు ప్యాను ఇలాంటివన్నీ కొనివ్వాలన్నారు పెళ్ళయ్యాక నెమ్మదిమీద ఒకటొకటి కొనిస్తామని చెప్పానమ్మగారు! అంది దృఢంగా ఆదెమ్మ

కట్నాన్ని మించిపోయి వున్నాయి కోరికలు ఇవన్నీ ఎలా నెరవేరుస్తుందో ఆదెమ్మ? మనసులో అనుకొని పోన్లే నీ ఆశ ఫలించింది ఆదెమ్మా! నాకు చాలా ఆనందంగా వుంది నిశ్చయ తాంబూలాలు కూడా పుచ్చేసుకున్నారా? అన్నారు మహలక్ష్మిగారు

ఇంకా లేదమ్మగారూ! మంచిది చూపించుకొని పది పదిహేను రోజుల్లో వచ్చి ఖాయం చేసుకుందామన్నారు వాళ్ళు ఏదో మీరంతా దయ చూపిస్తే తొందరగా మల్లికి పెళ్ళి చేసేద్దామనుకుంటున్నాం అమ్మగారూ!

మేము మాత్రం పెద్ద సహాయం చెయ్యగలిగిందేముంది ఆదెమ్మా యాభయ్యో- వందో సర్దటం తప్ప! అన్నారు నవ్వేస్తూ మహలక్ష్మిగారు

అదే చాలమ్మగారు ఆ మాత్రమైనా ఇచ్చే వాళ్ళుండొద్దూ! అని గదులు తుడవటానికి లోపలికెళ్ళిన ఆదెమ్మ- పడగ్గదిలో ఎడుకొనివున్న లలితను చూసి నువ్వెప్పుడొచ్చావు చిన్నమ్మలూ? అంది ఆశ్చర్యపోతూ

లలిత వదనం వాడిపోయి వుంది ఏదో బాధ ఆమె ముఖంలో స్పష్టంగా ద్యోతకమవుతోంది ఆదెమ్మకు సమాధానంగా నిన్న సాయంత్రం వచ్చాను అంది ముక్తసరిగా లలిత

అదేం చిన్నమ్మలూ అలా వున్నావ్? తిరిగి అడిగింది ఆదెమ్మ లలిత మాట్లాడలేదు

గది తుడుస్తూందే కాని అంత అకస్మాత్తుగా లలిత ఎందు కొచ్చేసిందో ఆదెమ్మ కర్థం కాలేదు ఆ ఇంట్లో అందరి కంటే ఎంతో హుషారుగా ఎప్పుడూ నవ్వుతూండే పిల్ల లలిత మాత్రమే అలాంటిది పెళ్ళయ్యాక లలితలో ఆ నవ్వూ హుషారు మాయమై పొయ్యాయి ఏ విషయమైనా మహలక్ష్మిగారు దాపరికం లేకుండా చెబుతారు గనక పనంతా అయ్యాక ఆమె దగ్గర కొచ్చి లలితమ్మకు ఒంట్లో బాగుండలేదా అమ్మగారూ? అంది ఆదెమ్మ

ఒంట్లో బాగుండక పోవడం కాదు ఆదెమ్మా దాని బతుకే బాగుండలేదు పెళ్ళి టైములో అల్లుడిగారికి స్కూటరు కొనిస్తామన్న సంగతి నీకు తెలిసిందే కదా అదివ్వలేదని లలితను బాధ పెట్టడం అల్లుడిగారికి పరిపాటై పోయింది అలా బాధ పెట్టినంతలో స్కూటరు రాదనుకున్నారేమో- ఈసారి ఆకంగా- మీ నాన్న చేత స్కూటరు కొనిపించి ఉత్తరం వ్రాయి అప్పుడొచ్చి తీసుకెళ్తానని దాన్ని పంపేశారు బాధాపూరిత కంఠంతో అన్నారు మహలక్ష్మిగారు

ఇవ్వాళ కాకపోతే రేపైనా కొనిస్తారు కాని మాటన్నాక మానేస్తారేమిటమ్మా! అంది ఆదెమ్మ

ఇంత ఆలశ్యం చెయ్యడం మనదే తప్పులే ఆదెమ్మా ఇప్పటికిప్పుడు స్కూటరు కొనివ్వటం




నూతన యవ్వనం పొందండి! సంతాన వంతులు కండి చర్మ వ్యాధులనుండి విముక్తులు కండి హస్త ప్రయోగమువలన కలుగు నరముల బలహీనత, శీఘ్ర స్ఖలనము, అంగము చిన్నదగుట, అవసర కాలమందు అసంతృప్తి, సంతానము లేక పోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స! పోస్టు ద్వారా చికిత్స కలదు.

**"క్యాంపులు":** ప్రతి ఆదివారం **'భీమవరం'** షణ్ముఖ లాడ్జిలో ఉదయం 8 గం మండి సాయంత్రం 6–30 గం వరకు ప్రతి నెల 1 మరియు 16 తేదీలలో **'రాజమండ్రి'** హోటల్ అశోకాలో కోటగుమ్మం దగ్గర మధ్యాహ్నం 12 గం. మండి రాత్రి 9 గం. వరకు.

**డా॥ డి. మార్కండేయులు**

**ఆయుర్వేద భిషక్, సెక్స్ & స్కిన్ స్పెషలిస్ట్,**

**పార్కురోడ్, గుడివాడ - 521301**

**ఫోన్స్ : 522 & 540**



**ఆదా చేయండి రు.11 లు.** **పోస్టుద్వారా భారతి తెప్పించుకోండి!**

**ఆఫ్‌సెట్ ముద్రణతో భారతి మాస పత్రిక...**

భారతి మాసపత్రిక యిప్పుడు అనేక మార్పులతో కొత్త ఆకర్షణలతో వెలువడుతోంది సాహిత్యం కవిత్వంతో పాటు భారతిలో యెక్కువ మంది పాఠకులు కోరే విధంగా కథలు సీరియల్స్ అధిక సంఖ్యలో నే యిప్పుడు చోటు చేసుకుంటున్నవి ఈ మార్పును మీరు గమనించే వుంటారని ఆశిస్తున్నాము

భారతి సంవత్సర చందా (పోస్టు ద్వారా రు 51/–లు) ఒకేసారి చెల్లించే వారికి రు 11/–లు ముదరా వుంటుంది

అంటే మీరు కేవలం రు 40/–లు చెల్లిస్తే ప్రతినెలా భారతి పోస్టు ద్వారా మీ ఇంటికే అందుతుంది

ఈ అవకాశమును మా పాఠకులు సాహిత్యాభిమానులు విరివిగా వుపయోగించుకొనగలరు

చందా సైకమును ఆంధ్రపత్రిక గాంధినగరం విజయవాడ–3కి మనియార్డరు లేదా డిమాండు డ్రాఫ్టు ద్వారా పంపుతూ ఈ దిగువ కూపను జతపర్చ కోరుతాము

అయ్యా

నేను భారతి మాసపత్రికకు చందాదారునిగా చేరదలుచుకున్నాను చందా సైకము రు 40/– డి డి / ఎం ఒ ద్వారా పంపుతున్నాను

పేరు ______________________

ఇంటి నెం ______________________

సాధ్యం కాదు గనుక ఆ ఎమౌంటు ఇచ్చేద్దామని అప్పుకోసం ప్రయత్నిస్తున్నారు మీ అయ్యగారు' పద్మకు రమకు కూడా కొంత డబ్బు అప్పుగా ఇవ్వమని ఉత్తరాలు వ్రాశాం వాళ్ళేం చేస్తారో చూడాలి? అన్నారు బరువెక్కిన హృదయంతో మహాలక్ష్మిగారు

ఎంత కష్టం వచ్చిందమ్మగారు మీకు? చదువు కున్నాయన కూడా ఇలా చెయ్యడం బాగుండలేదు' అని తనూ కొన్సేపు బాధపడి మరో ఇంట్లో పని చెయ్యాల్సి వుండటంతో వెళ్ళిపోయింది ఆదెమ్మ

ఎంత చదివితే మాత్రం ఏమిటి ప్రయోజనం సంస్కారం లేకపోయాక కావాలంటే అరడజను స్కూటర్లు కొనుక్కోగల శక్తి అల్లుడికున్నా తమను పీడించటమే అతడి ధ్యేయం' అసలు తమ పరిస్థితి మారినప్పుడే తమకు తగ్గ సంబంధం చూసి లలితకు పెళ్ళి చేసివుంటే ఈ బాధా ఆవేదనా లేకపోయేది అనుకున్నారు దు ఖం ముంచుకురాగా మహాలక్ష్మిగారు

* * * *

ప్రతిరోజూ పన్లోకి రావటంతోనే లలిత సంగతి ఏమైంది అడుగుతోంది ఆదెమ్మ అందుకు మహాలక్ష్మిగారి పెదవి విరుపే సమాధానమవుతూంది పద్మనుంచిగాని రమ నుంచి గాని ఎలాంటి సహాయం అందదని మహాలక్ష్మిగారి మాటల వల్ల తేట తెల్లమైంది

పది రోజుల తర్వాత డబ్బు సర్దుబాటైందిలే ఆదెమ్మా అల్లుడిగారికి రమ్మని ఉత్తరం వ్రాసేశాం నిన్న' అన్నారు నవ్వు మొహంతో మహాలక్ష్మిగారు

చల్లని మాట చెప్పారమ్మగారు' ఈ పది రోజులుగా లలితమ్మ గురించి నేనెంత బాధపడ్డానో మీకు తెలియదు అంటూ తన సంతోషాన్ని ప్రకటించి గబగబా పని పూర్తి చేసుకొని – వెళ్ళేముందు మహాలక్ష్మిగారితో –

అమ్మగారూ నేను రేపు పన్లోకి రాను' అంది ఆదెమ్మ

మళ్ళీ ఏమైందట?

ఏం లేదమ్మగారు , రేపు మల్లికి సంబందం ఖాయపర్చుకుంటున్నాం' అందుకని మీకు శ్రమివ్వక తప్పటం లేదు'

ఎవరు ఆ వుయ్యూరు వాళ్ళేనా?

కాదమ్మగారూ ఇంతకు ముందు కూలిపని చేసుకుంటున్నాడని చెప్పానే వాళ్ళు' అంది నవ్వుతూ ఆదెమ్మ.

ఆదేమిటి మొన్న వచ్చిన వాళ్ళు కాదన్నారా ఆదెమ్మా?

వాళ్ళు కాదని లేదమ్మగారూ' నేనే ఆ సంబందం కాదన్నాను మల్లి పెళ్ళి గురించి ఎన్నో కలలు కన్నాను కానీ కలలంత అందంగా వాస్తవం వుండదని బోధ పడింది ఏ మనిషైనా పరుగెత్త గలిగే వేగంతోనే పరుగు పెట్టాలి తప్ప శక్తికి మించిన పరుగు పెట్టకూడదని మీనుంచే తెలుసుకున్నానమ్మగారూ' అప్పో సప్పో జేసి ఉద్యోగం చేసుకుంటున్న ఆ అబ్బాయికి కట్నం ఇచ్చి పెళ్ళి చేసినా– తర్వాత అతగాడి కోరికలన్నీ తీర్చలేకపోతే నా కూతురి బతు కేమవుతుందో నన్న బయం పట్టుకుంది చిన్నమ్మల్ని చూశాక నాకు మీరు గనక ఏదో చేసి లలితమ్మ జీవితాన్ని వెంటనే చక్కదిద్ద గలిగారు మా లాంటి వాళ్ళకది సాధ్యం కాదు కదమ్మగారూ' అంది ఆదెమ్మ

నువ్వు పని మనిషివైనా శక్తికి మించిన పరుగు పెట్టకూడదన్న నిజాన్ని చాలా చక్కగా గ్రహించావు ఆదెమ్మా' మా పరిస్థితి మారిపోయిన రోజున ఈ మాత్రం ఆలోచించ గలిగి వుంటే ఈ రోజున లలిత జీవితాన్ని చక్కదిద్దడానికి ఇల్లు తనఖా పెట్టే దుస్థితి మాకు సంభవించకుండా వుండేదని పిస్తోంది అన్ని సంబంధ బాంధవ్యాలు డబ్బుతోనే ముడివడివున్న ప్రస్తుత పరిస్థితుల్లో - ఆర్థిక బలంలేని మనుషులంతా ఇంత లోతుగా ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటే కష్టాలు కొని తెచ్చుకునే పనుండదు కూలివాడైనా ఆ అబ్బాయి మల్లిని మల్లె పువ్వులా చూసుకుంటాడనీ మల్లి జీవితం

మూడు పువ్వులు ఆరుకాయిలుగా సాగిపోవాలని ఆ సర్వేశ్వరుణ్ణి మనసారా కోరుకుంటున్నాను' అన్నారు నిండు మనసుతో మహాలక్ష్మిగారు

ఆమె అనురాగపూరితమైన మాటలకు ఆదెమ్మ కన్నులు ఆనందంతో చెమ్మగిల్లాయి □

## ఈ·వేమన·పద్యాలు




సాధుసజ్జనులను సంతరించినవాడు
ప్రజల సంతసంబు పరచువాడు
కదిసి శాస్త్రములను కడకు జూచినవాడు
పాదుకొన్న ముక్తిపరుడు వేమ